నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
22 నవంబర్ 2023
పేజీలు 8




# ఎస్‌బీఐలో కొలువుల జాతర

## డిగ్రీతో క్లరికల్ పోస్టులు

## 8773 ఖాళీలు

- మొత్తం ఖాళీలు: 8773(రెగ్యులర్- 8283+బ్యాక్‌లాగ్ 490)
- పోస్టులు: జూనియర్ అసోసియేట్స్ (కస్టమర్ సపోర్ట్ అండ్ సేల్స్)
- పేస్కేల్: రూ.17,900-47,920 (ప్రారంభ వేతనం రూ.17,900+ అర్హమైన రెండు అడ్వాన్స్ ఇంక్రిమెంట్స్). మెట్రో పట్టణాల్లో రూ.37,000 వరకు ప్రారంభ వేతనం వస్తుంది.
- వయస్సు: 2023, ఏప్రిల్ 1 నాటికి 20-28 ఏండ్ల మధ్య ఉండాలి.
- విద్యార్హతలు: 2023, డిసెంబర్ 31 నాటికి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. ప్రస్తుతం డిగ్రీ ఫైనల్ ఇయర్/ సెమిస్టర్ చదువుతున్న వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు

### ఎంపిక విధానం

- ఆన్‌లైన్ టెస్ట్ (ప్రిలిమ్స్+మెయిన్స్), లోకల్ లాంగ్వేజ్ టెస్ట్ ద్వారా

### ఫేజ్-1 ప్రిలిమినరీ ఎగ్జామినేషన్

- ఆబ్జెక్టివ్ విధానంలో పరీక్ష నిర్వహిస్తారు. 100 మార్కులకు ఉంటుంది
- పరీక్ష కాలవ్యవధి 60 నిమిషాలు
- పరీక్షలో ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 30 ప్రశ్నలు- 30 మార్కులు
- న్యూమరికల్ ఎబిలిటీ నుంచి 35 ప్రశ్నలు- 35 మార్కులు
- రీజనింగ్ ఎబిలిటీ నుంచి 35 ప్రశ్నలు- 35 మార్కులు ఉంటాయి.

నోట్: పోస్టుల సంఖ్యకు సుమారు 10 రెట్ల మంది అభ్యర్థులను ప్రిలిమ్స్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా మెయిన్స్‌కు ఎంపిక చేస్తారు.

### ఫేజ్-2 మెయిన్ ఎగ్జామినేషన్

- పరీక్షలో 190 ప్రశ్నలు ఇస్తారు. 200 మార్కులు
- జనరల్ అవేర్‌నెస్ నుంచి 50 ప్రశ్నలు- 50 మార్కులు
- జనరల్ ఇంగ్లిష్ నుంచి 40 ప్రశ్నలు- 40 మార్కులు
- క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ నుంచి 50 ప్రశ్నలు- 50 మార్కులు
- రీజనింగ్ ఎబిలిటీ & కంప్యూటర్ ఆప్టిట్యూడ్ నుంచి 50 ప్రశ్నలు- 60 మార్కులు ఉంటాయి.
- పరీక్ష కాలవ్యవధి రెండు గంటల నలభై నిమిషాలు

నోట్: ప్రిలిమ్స్, మెయిన్స్‌లో నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి జవాబుకు 1/4 వంతు మార్కు కోత విధిస్తారు.

నోట్: తుది ఎంపికలో ప్రిలిమినరీ ఎగ్జామ్ మార్కులను పరిగణనలోకి తీసుకోరు. కేవలం మెయిన్స్ ఎగ్జామ్ మార్కుల ఆధారంగా ఫైనల్ సెలక్షన్ చేస్తారు. దీంతో పాటు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్, లోకల్ లాంగ్వేజ్ టెస్ట్ (అవసరమైన వారికి)లో అర్హత సాధించిన వారికి మాత్రమే ఉద్యోగ అవకాశం కల్పిస్తారు.

పరీక్ష కేంద్రాలు: రాష్ట్రంలో హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్లగొండ, వరంగల్

**ముఖ్యతేదీలు**

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
చివరితేదీ: డిసెంబర్ 7
ప్రిలిమినరీ ఎగ్జామ్: 2024, జనవరిలో
మెయిన్స్ ఎగ్జామ్: 2024, ఫిబ్రవరిలో
వెబ్‌సైట్: https://sbi.co.in/web/careers/current-openings

**ఎస్‌బీఐ.. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్. ఈ బ్యాంక్‌లో జాబ్ సాధించాలనేది చాలామంది డ్రీమ్. మంచి జీతభత్యాలు, భద్రత, భరోసా కలిగిన జాబ్స్. అంతేకాదు పదోన్నతులకు అవకాశం. ప్రత్యేక సౌకర్యాలతో కూడిన కొలువులు. కేవలం డిగ్రీ అర్హత ఉంటే చాలు. రెండు దశల్లో జరిగే పరీక్షల్లో ప్రతిభ చూపిస్తే జాబ్ మీ సొంతం. ఎస్‌బీఐ నుంచి 8773 క్లర్క్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైన నేపథ్యంలో నోటిఫికేషన్ వివరాలు సంక్షిప్తం...**




What Next after Graduation 5

డేటా సైన్స్.. భవిష్యత్తుకు భరోసా 7

బయోడైవర్సిటీ చట్టం - గ్లోబల్ బాయిలింగ్ యుగం 8
